క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాజాపేట: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలను సరిచేయడానికి విద్యుత్ నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న రాంరెడ్డి

బొమ్మలరామారం: మండలంలోని రామలింగంపల్లి గ్రామంలోఎంపీటీసీ సభ్యుల ఏర్వ హేమంత్ రెడ్డి రూ.40 వేల వ్యయంతో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ చిన్న రాంరెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ యంజాల కళ సత్యనారాయణ, ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ బొల్లంపల్లి తిరుపతి రెడ్డి, మల్లేష్, ఇంద్రసేనా రెడ్డి, భిక్షపతి, వెంకట్, అశోక్, నవీన్ సాయి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

వలిగొండ: చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్ అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎలిమినేటి జంగారెడ్డి ఏజీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, బత్తిని సహదేవ, రమేష్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలపాలని చెప్పారు. కార్యక్రమంలో గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేశం, బొడ్డు వెంకటేశం, సాల్వేరు లింగం, ప్రవీన్, దావనూరి వెంకటేశం, శానగొండ మల్లికార్జున్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

యాదగిరిగుట్ట: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ హెచ్చరించారు. ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడిపిన 49 మందికి శనివారం ఆలేరు జేఎఫ్‌సీఎం కోర్టు జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు. 26 మందికి రూ.2వేలు జరిమానా, 17 మందికి రూ.2వేల జరిమానాతో పాటు ఒక రోజు జైలుశిక్ష, ఆరుగురికి రూ.2వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.

దేశంలో ఫాసిస్టు పాలన



మాట్లాడుతున్న ఏశాల అశోక్

భువనగిరి: దేశంలో ఫాసిస్టు తరహా పాలన నడుస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ ఆరోపించారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా శనివారం భువనగిరి మండలంలోని బొమ్మాయిపల్లి, హన్మాపురం, మన్నెవారిపంపు, వడపర్తి, తుక్కాపురం, గౌస్‌నగర్, నాగిరెడ్డిపల్లి, ఎర్రంబెల్లి, బొల్లేపల్లి, అనాజీపురం గ్రామాల్లో ప్రచార జాత కొనసాగింది. కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అభిలాష్, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, లక్ష్మయ్య, పెంటయ్య, వెంకట్‌రెడ్డి, శాంతమ్మ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

భువనగిరి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఆర్డీఓ పరిపాలనాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ కొప్పుల వెంకట్‌రెడ్డి, ఎస్సై తేజంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, నాయకులు ప్రకాశ్‌రెడ్డి, రావుల అనిల్ పాల్గొన్నారు.

మురుగుతో అవస్థలు

- చౌటుప్పల్‌లో వేధిస్తున్న మురుగు కాలువల సమస్య
- 2018లో నిధులు కేటాయించినా ముందుకుసాగని ప్రధాన కాలువల నిర్మాణ పనులు



వినాయకనగర్ కాలనీలో నివాస గృహాల నడుమ ప్రవహిస్తున్న మురుగు నీరు



వ్యర్థాలు, మురుగు నీరు కలుస్తుండడంతో దుర్గంధంగా మారిన నాగులకుంట

చౌటుప్పల్: చౌటుప్పల్ పేరుకు మున్సిపాలిటీ అయినా అభివృద్ధిలో అంతంతమాత్రంగానే ఉంది. దశాబ్దాల కాలంగా ప్రధానంగా వేధిస్తున్న మురుగు కాలువల సమస్య ఇప్పటికీ అలాగే దర్శనమిస్తోంది. ఊరికి ఎగువ భాగంలో ఉత్తరం, దక్షిణం వైపు నుంచి వచ్చే మురుగు నీరు దిగువకు వెళ్లాలంటే అందుకు అనుగుణంగా ప్రధాన కాలువలు అవసరం. కానీ ప్రస్తుతం కాలువలు లేకపోవడంతో జనం మురుగుతో నిత్యం అవస్థలు పడుతున్నారు.

హైవేకు ఇరువైపులా ఇదే సమస్య..

పట్టణ పరిధిలో మొత్తం 11వార్డులు ఉన్నాయి. మధ్య నుంచి 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. ఉత్తరం వైపున 09, 10, 11, 12, 13, 19వార్డులు ఉండగా, దక్షిణం వైపున 14, 16, 17, 19, 20 వార్డులు ఉన్నాయి. ఇందులో 09, 10, 16వ వార్డుల్లో కొంత మురుగు ఆయా ప్రాంతాల్లోకే వెళ్తుండగా మిగతా అన్ని వార్డుల మురుగునీరు తప్పనిసరిగా దిగువకు(వలిగొండ రోడ్డువైపుకు) వెళ్లాల్సిందే. ఇందుకోసం అవసరమైన ప్రధాన మురుగు కాలువలు లేక ఆ నీరు ఇష్టానుసారంగా ప్రవహిస్తోంది. గాంధీ పార్కు నుంచి జాతీయ రహదారి మీదుగా శ్రీవాణీ హోటల్ పక్క నుంచి వలిగొండ రోడ్డు వరకు, విద్యానగర్‌కాలనీ నుంచి రాంనగర్ మీదుగా వలిగొండ రోడ్డు వరకు, హనుమాన్‌నగర్, బంగారిగడ్డ ప్రాంతాల నుంచి శ్రీవాణీ హోటల్ వరకు ప్రధాన మురుగుకాలువల నిర్మాణం జరగాల్సి ఉంది.

2018 నుంచి ఎదురుచూపులు

2018లో నూతనంగా మున్సిపాలిటీలు ఏర్పడిన సమయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్ల నిధులు కేటాయించింది. ఈ నిధులు ప్రధానంగా పారిశుధ్యం కోసమని అప్పట్లో అధికారులు ప్రకటించారు. వీటితో ప్రధాన కాలువల నిర్మాణం చేస్తామని తెలిపారు. ఇప్పటికీ ఐదేళ్లు గడుస్తున్నా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. త్వరలోనే అవుతుందని, ప్రక్రియ టెండర్ల దశలో ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతూ కాలం గడుపుతున్నారే తప్ప పని మాత్రం జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

వర్షాకాలంలో తప్పని నరకం

మురుగు కాలువల సమస్య సాధారణ రోజులతో పోలిస్తే వర్షాకాలంలో అధికంగా ఉంటుంది. ఆ సీజన్ ముగిసే వరకు సమస్య ఉన్న ప్రాంతాల్లోని జనాలకు కంటి మీద కునుకు ఉండదు. కాలువలు లేక వరదనీరు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వచ్చి చేరుతోంది. గాంధీపార్కు, విద్యానగర్, శాంతినగర్, రాంనగర్, వినాయకనగర్, తంగడపల్లిరోడ్డు, కౌండిన్యనగర్, గణేష్‌నగర్, వెంకటరమణకాలనీలకు చెందిన ప్రజానీకం నరకం చవిచూడాల్సి వస్తోంది.

శాశ్వత పరిష్కారం చూపుతాం



చౌటుప్పల్‌లో మురుగు కాలువల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ప్రస్తుతం రూ.20 కోట్లతో పలు వార్డుల్లో పనులు జరుగుతున్నాయి. మంత్రి కేటీఆర్ సహకారంతో త్వరలోనే మరో రూ.50 కోట్లు విడుదల కానున్నాయి. ఈ నిధులతో సమస్యలన్నీ పరిష్కరిస్తాం.

– కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే

త్వరలోనే మురుగు కాలువల నిర్మాణం



తమ వార్డు పరిధిలో ప్రధానంగా పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రధాన మురుగు కాలువల నిర్మాణంపై దృష్టి పెట్టాం. విద్యానగర్‌లో పనులు ప్రారంభించాం. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వీలైనంత త్వరలో కాలువలన్నీ పూర్తి చేస్తాం. మురుగు సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తాం.

– తాడూరి శిరీష, 12వ వార్డు కౌన్సిలర్

ఇబ్బందిగా మారింది



పట్టణంలో ప్రధాన మురుగు కాలువల నిర్మాణం చాలా అవసరం. మురుగు నీరు నివాస గృహాల నడుమనే ప్రవహిస్తుంది. కాలువల కోసం ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో సమస్య చాలా ఇబ్బందిగా మారుతోంది. కాలువల నిర్మాణం జరిగితే సమస్య పరిష్కారం అవుతుంది.

– బొబ్బిళ్ల మురళి, స్థానికుడు

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



లబ్ధిదారులకు ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని గోరుకంటి చిన్న శంకర్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్ఓసీని హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత, సర్పంచుల ఫోరం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, నాయకులు సత్తయ్య, పాక నర్సింహ, కోసనం శేఖర్, సిద్దగోని వెంకటేశం, పాక లింగస్వామి, జూపల్లి లింగస్వామి, సిద్దగోని లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి: మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 20 మంది నాయకులు, కార్యకర్తలు శనివారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుమ్మేటి వెంకటేష్, రాజు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

చౌటుప్పల్: ఇటీవల నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డిని శనివారం ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

నిర్వాసితులను పట్టించుకోరా?

యాదగిరిగుట్ట రూరల్: బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న లప్పానాయక్‌తండా వాసులు చేపట్టిన దీక్ష శనివారం 29వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ.. పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని నెల రోజులుగా దీక్ష చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దాతరుపల్లిలో ప్రతి కుటుంబానికి 200 గజాల స్థలం ఇవ్వాలని, పెండింగ్ భూములకు పరిహారం చెల్లించాలని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, బిచ్యానాయక్ తండావాసులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

రామన్నపేట: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రామన్నపేటలోని బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్‌కే చాంద్, ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, అండాలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఎర్ర నిర్మల, కొలిపాక స్వప్న వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గూడ మధుసూధన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలిపెద్ది శ్రీధర్‌రెడ్డి, విజయ, ఆండెం జనపరెడ్డి, లక్ష్మీ, యామగాని ఎల్లయ్య, జయమ్మ, బత్తిని భిక్షపతి, నిర్మలతో పాటు 200 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం స్థానికంగా గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, మండల సెక్రటరీ జనరల్ సంగి వేణుగోపాల్‌యాదవ్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్‌బాబు, రైతు బంధు కన్వీనర్ గడ్డమీది పాండరి గౌడ్, జెడ్పీటీసీ కొలుకొండ రాములు, ఎంఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, సుద్దాల గ్రామశాఖ అధ్యక్షుడు మోగులాల్, సర్పంచ్ గూడ ఉపేందర్‌గౌడ్, ఎంపీటీసీ పాయిలి శ్రీను, నాయకులు తదితరులున్నారు.

ముస్లింల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

రాజాపేట: ముస్లింల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపేట మండలంలోని పాముకుంట మదిర గ్రామం కాషగూడెం, రాజాపేట గ్రామాల్లో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తాయబ్ అలీ, గోరేమియా, ఫయాజ్ హుస్సేన్, జానీ, అక్బర్‌పాషా, ఎస్‌కే కరీమ్, ఎంబీ షరీఫ్, మగ్దూమ్, మౌలాన, పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



తహసీల్దార్ కార్యాలయంలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

గుండాల: ముస్లింలకు రంజాన్ కానుకగా ప్రభుత్వం అందించిన దుస్తులను శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని 20 గ్రామాల్లోని ముస్లింలకు ఎంపీపీ తాండ్ర అమరావతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, ప్రజా ప్రతినిధులు భిక్షమయ్య, మహేష్, పాల అబ్బులు, తహసీల్దార్ జ్యోతి, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, శోభన్‌బాబు, రాములు, ఖాజామోహినోద్దిన్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూరు: ప్రభుత్వ పథకాలను ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆప్షన్ ఫోరం అధ్యక్షుడు ఎండీ బురాన్ అన్నారు. శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సహకారంతో ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఈ 17న ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జహంగీర్, అఫ్జల్, షానూర్, ముజఫర్, జుబేర్, అస్మత్, సల్మాన్, సుఫిన్, జమీర్, జాకీర్ పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

మోటకొండూరు: పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుల ఆత్మహత్యలు ఆపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. బీజేపీ హటావో.. దేశ్‌కీ బచావో నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో బైక్ జాతా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహాయ కార్యదర్శులు ముసుగు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు కార్యవర్గ సభ్యులు పశువుల నరసింహ, ఆలేటోళ్ల శ్రీనివాస్, మంచాల రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా హరికృష్ణ

వలిగొండ: వడ్డెర సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా మండల పరిధిలోని గోల్నేపల్లికి చెందిన గండికోట హరికృష్ణ నియామకమయ్యారు. ఈమేరకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినట్లు శనివారం హరికృష్ణ తెలిపారు.

వసతుల కల్పనకు కృషి

రామన్నపేట: రామన్నపేట పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీటీసీ వనం హర్షిని తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని 8వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించే సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో లింగయ్య, లింగారావు, పార్వతమ్మ, శ్రీనివాస్, రామలింగయ్య ఉన్నారు.

మంద రమేష్‌కు దళితరత్న అవార్డు

వలిగొండ: మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన మంద రమేష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ మేడి పాపయ్య ఈ అవార్డు ప్రదానం చేశారు.

చింతల బాబుకు..

చౌటుప్పల్: పట్టణ కేంద్రానికి చెందిన చింతల బాబు దళిత రత్న అవార్డు అందుకున్నారు. బైండ్ల కులంలో అందించిన సేవలకుగాను శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు.

వెంకటేశంకు జగ్జీవన్‌రామ్ స్మారక పురస్కారం

వలిగొండ: మండల కేంద్రానికి చెందిన ట్రస్మా అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం బాబు జగ్జీవన్‌రామ్ స్మారక పురస్కారం అందుకున్నారు. విద్యారంగంలో అందిస్తున్న సేవలకుగాను పుడమి సాహితి వారు శనివారం నల్లగొండలో ఈ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో పుడమి సాహితి వేదిక అధ్యక్షుడు చిలుముల రాంరెడ్డి, కంచర్ల శ్రీనివాస్, డాక్టర్ కావూరి శ్రీనివాసరావు, వాకిటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరమేష్‌కు సన్మానం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రానికి చెందిన దళిత యువరత్న అవార్డు పొందిన కూరెళ్ల పరమేష్‌ను శనివారం గాంధీనగర్ కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ రాష్ట్ర స్థాయి ఉత్సవాల కమిటీలో ఉత్తమ సంఘ సేవకర్తగా అవార్డు పొందిన పరమేష్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ డంపింగ్ యార్డు తరలించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న వైకుంఠధామాన్ని డంపింగ్ యార్డుగా మార్చారని కాలనీకి చెందిన యువకులు శనివారం వైకుంఠధామం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. వారిలో బూడిద నాగరాజు, బూడిద నరేష్, బుగ్గ శ్రీకాంత్, బూడిద సాయికుమార్, నిరంజన్, అశోక్, కుమార్, మచ్చి తదితరులున్నారు.

→ అయ్యప్ప దేవాలయంలో విషు పండుగ

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం విషు పండుగ (కేరళ నూతన సంవత్సరం) ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకం, మహాపడి పూజ జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు.

→ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శ్రీఅయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతు సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

→ కంటి వెలుగును వినియోగించుకోవాలి

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈనెల 17 నుంచి నిర్వహించే కంటివెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి కోరారు. కంటివెలుగు విజయవంతం కోసం గ్రామపంచాయతీ రూపొందించిన ఆహ్వానపత్రికను శనివారం ఆమె ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కేతమ్మ, వార్డు సభ్యుడు వేముల సైదులు, ఆశకార్యకర్తలు కవిత, సూర్యకళ పాల్గొన్నారు.

→ సమ్మె నోటీసు ఇచ్చిన జీపీ కార్యదర్శులు

రాజాపేట: తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సూపరింటెండెంట్ హరితాదేవికి సమ్మె నోటీసు అందజేశారు. వారిలో భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్, గాంధీ, పవన్, ఉమేష్, చక్రధర్, సంపత్, దేవమణి, జ్యోతి, స్వర్ణ, పవన్, రమేష్ ఉన్నారు.

→ రెగ్యులరైజ్ చేయాలని వినతి

అడ్డగూడూరు: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తయినందున రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్య కోరారు. ఈమేరకు శనివారం పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపీఓ ప్రేమలతకు వినతిపత్రం అందజేశారు. వారిలో నవీన్, వెంకటేష్ ఉన్నారు.

→ పూడికతీత పనులు కొనసాగించాలి

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి చెరువు పూడికతీత పనులు మధ్యలో నిలిపివేయకుండా కొనసాగించాలని కోరుతూ శనివారం రైతులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరువుకింది రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పూడికతీత పనులు పూర్తయితే చెరువునీటి సామర్థ్యం పెరిగి రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, రైతు సంఘం అధ్యక్షుడు దొడ్డమోని కృష్ణ, ముప్పిడి సత్తయ్య, పోతగల్ల దానయ్య, చెరుకు మల్లయ్య, సంకు నర్సింహ, మెర్గు జెన్నయ్య, వంగూరి పెంటయ్య, మోటె రాజు, దొడ్డమోని ప్రభాకర్, ఇబ్రహీం పట్నం అంజయ్య తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

తుర్కపల్లి: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి జేఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. కులమతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అనంతరం ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు స్థానిక సమస్యలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్య సుశీల, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహమద్ షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.

18న 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఈనెల 18న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆస్పత్రి శంకుస్థాపనతో పాటు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయం, షాదీఖానా చైర్మన్లు ఊడుగు మల్లేష్, ఖలీల్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, నాయకులు బొంగు జంగయ్య, గుండెబోయిన వెంకటేష్, జాల మల్లేష్, బొమ్మిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కానుగుల వెంకటయ్య, చిన్నం బాలరాజు, అల్మాసిపేట కృష్ణ, బొడిగె బాలకృష్ణ, బొడిగె ఆనంద్, బాల మల్లేష్, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి, మెట్టు మహేశ్వర్ రెడ్డి, తడక కిరణ్ తదితరులున్నారు.

దివ్యాంగ భక్తులకు వీల్‌చైర్లు ఏర్పాటు చేయాలి



ఈఓకు వినతిపత్రం అందజేస్తున్న కిరణ్ తదితరులు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రానికి వచ్చే దివ్యాంగ భక్తుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కోరారు. ఈమేరకు శనివారం ఆలయ ఈఓ గీతారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణాల్లో మెట్లు ఉన్న చోట ర్యాంప్‌లు ఉండాలన్నారు. కుటుంబంతో వచ్చిన దివ్యాంగుడితో పాటు వారి కుటుంబానికి ఉచిత దర్శనం కల్పించాలని కోరారు. ఈఓను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కనకబోయిన నాగరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ నిర్వాహకులు

భువనగిరి: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద గోశాలకు క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటిమల్ల రాములు సహకారంతో వరి గడ్డి అందజేశారు. అనంతరం వాసవీ క్లబ్ బిల్డింగ్ కమిటీ చైర్మన్ మార్త వెంకటేశ్వర్ సహకారంతో నిరుపేద మహిళలతో పాటు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి రవీందర్, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి భాస్కర్, మంచాల ప్రభాకర్, రమేష్, రుషికేష్, వెంకటేశ్వర్లు, వేణుమాదవ్, గాదె శ్రీనివాస్, శ్రీధర్, హనుమంతరావు పాల్గొన్నారు.

ఆలయాల స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలి

అడ్డగూడూరు: మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో శివాలయం, ఎల్లమ్మ గుడి, దుర్గమ్మ గుడి, పాపమ్మ ఆలయాలకు చెందిన స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని సర్పంచ్ నారగోని అంజయ్య కోరారు. ఈమేరకు శనివారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనాయణకు వినతిపత్రం అందజేశారు. అధికారులు సర్వే చేసి ఆలయ భూమిని ఆలయానికి చెందేటట్లు చూడాలని కోరారు. వారిలో ఉపసర్పంచ్ గంగరాజు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం

బొమ్మలరామారం: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆ సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రవి, రాజు, తాడెం ఆంజనేయులు, ప్రకాష్, దశరథ పాల్గొన్నారు.